జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతీ అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, ఏప్రిల్ 18, 2026 పేజీలు: 8

## ఎస్.టి. సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే
# చర్యలు తప్పవు

- జాతీయ ఎస్.టి. కమిషన్ హెచ్చరిక
- తండాల్లో పర్యటన, గ్రామ సభలు అధికారులతో సమీక్షలో కీలక ఆదేశాలు




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి బ్యూరో): అణగారిన వర్గాలైన ఎస్.టి.లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ సూచించారు. ఎస్.టి.లకు సంబంధించిన సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మహబూబ్‌నగర్ రూరల్ మండలం లాల్యా నాయక్ తండా, హన్వాడ మండలం రాము నాయక్ తండాలను సందర్శించి గ్రామ సభల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

జాతీయ ఎస్.టి. కమిషన్ కోర్టు తరహాలో పనిచేస్తుందని, ఫాస్ట్‌ట్రాక్ విధానంలో సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన తెలిపారు. దక్షిణ భారతదేశంలో కమిషన్ కార్యాలయం లేకపోవడంతో త్వరలో



## వరి కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లు
# పక్కాగా చేయాలి

-వరి కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




## రోడ్డు ప్రమాదంలో ఇరువురు
# యువకుల మృతి



కొల్లాపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము నుండి హైదరాబాదుకు మామిడికాయలను తరలిస్తున్న బొలెరో వాహనము పెద్దకొత్తపల్లి మండలం జొన్నల బొగడ గ్రామం సమీపం లో శుక్రవారం రాత్రి మోటార్ సైకిల్ ను ఢీ కొనగా ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. ఒక వ్యక్తికి సీరియస్ గా ఉండడం తో వైద్యశాలకు తరలించారు. ప్రమాద సంఘటన సమాచారము సమాచారం తెలిసిన పెద్దకొత్తపల్లి మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు విచారణ చేపట్టారు.

## నిబంధనల మేరకే లే అవుట్లకు
# అనుమతులు

నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లే - అవుట్ లకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. శు క్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ లే అవుట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లేఅవుట్ల అనుమతుల జారీ విషయంలో అధికారులు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమతుల కోసం కమిటీ కి వచ్చిన జిల్లా కేంద్రానికి సంబంధించి నాలుగు లేఅవుట్ల దరఖాస్తుల పై అన్ని శాఖల అధికారుల క్లియరెన్స్ ను కలెక్టర్ అడిగారు. అయితే లే అవుట్ కమిటీ కి వచ్చిన నాలుగు లే అవుట్ లలో రెండు లే అవుట్ లకు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ అనుమతులు జారీ చేసింది. మిగతా రెండు లే అవుట్ల అనుమతులను కమిటీ నిరాకరించింది.

## 'అరైవ్ అలైవ్"తో రోడ్డు భద్రతపై చైతన్యం-ప్రాణాలను కాపాడుదాం

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




గద్వాల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లాలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచే దిశగా "అరైవ్ అలైవ్"కార్యక్రమం ప్రభావవంతంగా నిర్వహించబడింది.గద్వాల మండల కేంద్రంలోని వజ్రా ఫంక్షన్ హాల్‌లో జరిగిన

# వరి కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లు పక్కాగా చేయాలి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలోని ఐ.డీ.ఓ.సీ భవనంలో శుక్రవారం వరి కొనుగోళ్లపై సన్నాహక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాబోయే రబీ 2025--26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి,ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్,రవాణా,లీగల్ మెట్రాలజీ అధికారులు,డీసీఓల సీఈఓలు,డీఆర్‌డీఓ లు, ఏపీఎంలు,మండల వ్యవసాయ అధికారులు,గన్నీ రవాణా కాంట్రాక్టర్లు,ఏఎంసీ కార్యదర్శులు,సివిల్ సప్లైస్ అధికారులు మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్ల ప్రతినిధులతో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్ తో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ విస్తృతంగా సమీక్ష నిర్వహించి నాగర్ కర్నూల్ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం,రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం వంటి వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ గరిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో నిల్వల వద్ద ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా రబి సీజన్లో 1,87418 ఎకరాల్లో దాదాపుగా 1 లక్ష 20 వేల మంది రైతుల నుండి 4 లక్షల 44,033 మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయఅధికారులు అంచనా వేశారని రైతులు తమ పంటకు న్యాయమైన ధర పొందేలా ప్రభుత్వం చేపట్టిన వరి కొనుగోలును సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వరికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించిన సాధారణ రకం రూ: 2,369 క్వింటాల్, ఏ-గ్రేడ్ రకం రూ: 2,389 క్వింటాల్ మద్దతు ధర ప్రకారం రైతులకు అందించాలని,రాష్ట్ర ప్రభుత్వం అదనంగా క్వింటాలుకు రూ: 500 చొప్పునరైతులకు ఇస్తున్న చెల్లింపులు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రవాణా ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా పరిపాలన కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని, కాంట్రాక్టర్లు నిర్దేశించిన సంఖ్యలో వాహనాలను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించేలా ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థను బలోపేతం చేయాలని,ప్రతి సెక్టార్‌కు 25 ప్రత్యేక లారీలను ఏర్పాటు చేయాలని నిల్వగిడ్డంగులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చూడాలని,ధాన్యం నాణ్యత కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని,రైస్ మిల్లులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని సేక రించి సమయానికి మిల్లింగ్ పూర్తి చేయాలని, రైతులు తమ పంటను విక్రయించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ఉండటానికి రవాణా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని ఈ క్రమంలో వాహనాల కొరత కారణంగా ధాన్యం తరలింపులో జాప్యం జరిగితే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని,అవసరమైన లారీలు ఏర్పాటు చేయడంలో విఫలమైతే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే అవకాశముందని రావాణా
పరంగా ఇబ్బందులు తలెత్తితే సస్పెండ్ చేస్తానని కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి



చేయాలని,రైతులు కేంద్రాలకు వచ్చిన వెంటనే వారి ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి నమోదు చేసి కొనుగోలు ప్రక్రియవేగంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని,తీవ్ర ఎండల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలైన త్రాగునీటి సదుపాయం,విశ్రాంతి కోసం నీడ,అవసరమైన చోట తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో రైతులు పంటల విక్రయం కోసం గంటల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని,ఈ పరిస్థితుల్లో తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని,ముఖ్యంగా వృద్ధులు, మహిళా రైతులు తీవ్రమైన ఎండల కారణంగా అసౌకర్యానికి గురవుతున్నారని ప్రతి కొనుగోలు కేంద్రంలో చల్లని నీరు కూర్చునే ఏర్పాట్లు,ఫ్యాన్లు, వైద్య శిబిరాలు,అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పక్కాగా చేయాలని కొనుగోళ్ల లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసే పంట తడవకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు చేపట్టి ప్రతి కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులు నిల్వ ఉంచాలని,అవసరమైనప్పుడు వెంటనే రైతులకు అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేయాలని,అకాల వర్షాలతో ధాన్యం నష్టపోకుండా ఉండేందుకు ప్రతి కేంద్రంలో తార్పాలిన్ కవర్లుసిద్ధంగా ఉంచాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అవసరమైన సదుపాయాలన్నీ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అనిఅన్నిశాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతం అవుతుందని అధికారులు బాధ్యతను నిబద్ధతతో విధులను నిర్వహించాలని విధులు పట్ల నిర్లక్ష్యం వహించినా బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామనిఆలసత్వం చోటు చేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# 'అరైవ్ అలైవ్'తో రోడ్డు భద్రతపై చైతన్యం-ప్రాణాలను కాపాడుదాం



ఈ కార్యక్రమం అవగాహన సమావేశంగా మాత్రమే కాకుండా ప్రజల్లో ప్రాణ భద్రతపై ఉద్యమంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ,"నా గ్రామంలో ప్రమాదాల వల్ల ఒక్క ప్రాణం కూడా కోల్పోవద్దు.ఇది ప్రతి సర్పంచ్ తీర్మానంగా మారాలి"అని పిలుపునిచ్చారు.హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని,చిన్న వయస్సులో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు."చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి కారణమవుతుంది"అని హెచ్చరించారు."గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించిన ఎస్పీ,ప్రమాదం జరిగిన తొలి గంటలోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న"క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్"పథకం గురించి వివరించి,ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన వారికి రూ.25,000 ప్రోత్సాహకం, బాధితుడి చికిత్సకు రూ.1.5 లక్షల వరకు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా వేదికపై సీపీఆర్ (సి పి ఆర్) ప్రదర్శించడం నిలిచింది.వైద్య నిపుణులు రాజు,షఫీ,అభినేష్ బృందం అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలను ప్రాక్టికల్‌గా వివరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వై.మొగులయ్య మాట్లాడుతూ,ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.సిఐ టంగుటూరు శ్రీను గ్రామ స్థాయిలో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.కార్యక్రమ సమన్వయకర్త ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ,"అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి విస్తరించడం లక్ష్యమని తెలిపారు.గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై.మొగులయ్య,సిఐ టంగుటూరు శ్రీను,గ్రామ సర్పంచులు,యువకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్.టి. సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు




హైదరాబాద్‌లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గ్రీవెన్స్ సెల్ ద్వారా ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో స్వీకరించి వేగంగా పరిష్కరించాలని సూచించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే బాధితులు కమిషన్‌కు ఆన్‌లైన్ లేదా ఇమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.సమావేశంలో గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, అటవీ భూములు, ఎస్.టి.లపై అత్యాచార కేసులు, పరిహారం వంటి అంశాలపై చర్చించారు. అత్యాచార కేసుల్లో వెంటనే రూ.25 వేల పరిహారం అందించాలని, కేసు తీవ్రతననుసరించి అదనపు సహాయం జాప్యం లేకుండా అందించాలని ఆదేశించారు.కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం జన్‌మన్ పథకం కింద మంజూరైన ఇళ్లను త్వరగా లబ్ధిదారులకు అందించాలని, పెండింగ్ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు.గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అటవీ భూముల వివాదాలపై అటవీ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి పరిష్కారం చూపాలని తెలిపారు.మొబైల్ సిగ్నల్ లేని ప్రాంతాల్లో టవర్‌లు ఏర్పాటు చేసేందుకు బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులు సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాల వివరాలు, మాతృ-శిశు మరణాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని వైద్య శాఖను ఆదేశించారు. హన్వాడ మండలం రాము నాయక్ తండాలో ఆశా వర్కర్ లేకపోవడంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సర్వే పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, కమిషన్ సూచనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ



సమావేశంలో ఎస్పీ దరావత్ జానకి, అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, హరిప్రియ, గిరిజన సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తండాల్లో పర్యటన -- ప్రజల సమస్యలపై స్పందన

లాల్యా నాయక్ తండా, రాము నాయక్ తండాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజలు రోడ్లు, తాగునీరు, విద్యుత్, పాఠశాల, రేషన్ దుకాణం వంటి సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.
మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలని, రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. అటవీ భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులకు హక్కులు కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం అవసరమని పేర్కొన్నారు.

# ఇండియన్ గ్యాస్ కొరకు తిప్పలు

## రాని ఓటీపీలతో తీరని పడికాపులు
## వందల సార్లు ఫోన్ చేసిన రాని ఓటీపీ
## వంట గ్యాస్ కొరకు పేద ప్రజల ఎదురు చూపులు
## ఓటీపీల కొరతను సాల్వ్ చేయండి



**కొల్లాపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో ఇండియా గ్యాస్ కొరత నెలకొంది. ఆయా మండలాల లోని ప్రజలు గ్యాస్ బుకింగ్ కొరకు ఫోన్లో ప్రయత్నించగా ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఓటిపి మాత్రం రావడం లేదని ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. అసలు రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లు ఉన్నాయా.....? లేవా....? అనవసరంగా ఓటీపీ పేరుతో పేద ప్రజలను మభ్య పెడుతున్నారా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ చేస్తున్న క్రమంలో ఓటీపీకీ బదులుగా 8 గంటల వరకు మీకు ఓటీపీ వస్తుందని మెసేజ్ కూడా వస్తుంది తీరా చూస్తే ఎనిమిది గంటలు వేచి చూసినా రావడలేదని భాదితులు చెప్తున్నారు. మరి కొందరికి 4 గంటల్లో ఓటీపీ వస్తుందని మెసేజ్ వస్తుంది కానీ రావడం లేదు. ఇలా అవే మెసేజ్ లు దాదాపుగా ఒక నెల రోజుల పాటు రావడం చర్చనీయాంశం. ఇక నెల నుంచి బుకింగ్ నంబర్స్ కి డయల్ చేయగా ఓటీపీ మాత్రం రావడం లేదని నిరాశతో ప్రజలు కట్టెల పొయ్యితో సర్దుకుపోతున్నారు. కావున ఇప్పటికైనా ఓటీపీ వంట గ్యాస్ సమస్య పై ఓటీపీ కొరత గ్యాస్ సిలిండర్ల కొరత తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ అయిపోవడానికి ఒక నెల ముందు నుంచే బుకింగ్ చేయడం ఓటిపి రావడం లేదు. ఇలా గ్యాస్ అయిపోయే వరకు ప్రయత్నించినప్పటికీ ఓటుకి మాత్రం రావడం లేదు. ఇప్పటికే బుకింగ్ చేయడానికి కొన్ని వందల సార్లకు పైగా ప్రయత్నించినా ఓటిపి మాత్రం రాలేదు. అనేక గ్రామం లో గ్యాస్ సిలిండర్ అవస్థలు తిప్పలు పడుకున్న బాధితులు ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి నిర్వహణ



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 17:**

గద్వాల జిల్లా కేంద్రంలో ని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష అధ్యక్షతన,ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన గొప్ప తత్వవేత్త,రాజకీయవేత్త అని తెలిపారు.భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని సమన్వయం చేసిన మహనీయుడిగా కొనియాడారు.దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు చైనా,పాకిస్థాన్ యుద్ధాల సమయంలో నాయకత్వానికి మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఉపాధ్యాయునిగా విద్యారంగానికి చేసిన సేవలుచిరస్మరణీయమని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చంద్రమోహన్, కోఆర్డినేటర్ ఏ.రాధిక, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి.సురేందర్ రెడ్డి,కే. సత్యన్న,డాక్టర్ సత్తెమ్మ, ఎంహెచ్ నాగభూషణం, కే.భాస్కర్,పవన్ కుమార్,సిహెచ్ శ్రీనివాస్,జిటి పద్మ, సూపరింటెండెంట్ జి. రమేష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమిస్తాం

### తెలంగాణ గిరిజన సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అశోక్

**కొల్లాపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేవెళ్ల డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు అమలు చేస్తామని ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయకుండా గిరిజనులకు మోసం చేయడాన్ని వ్యతిరేకిస్తూ త్వరలోనే అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ ప్రభుత్వానికి హెచ్చరించారు.కొల్లాపూర్ మండలం లోని గిరిజన తండాల్లో పర్యటిస్తూ తండా కమిటీలు, సభ్యత్వ క్యాంపియన్ స్థానిక సమస్యలు పరిష్కరించాలని సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు 15 రకాల వాగ్దానాలు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటన్నిటిని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు అమలు చేస్తామన్న ప్రభుత్వం రెండున్నర ఏళ్ల అవుతున్న ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులకు మోసం చేయడమే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని, అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి ఇంటికి 12 లక్షల రూపాయలు రుణమిస్తామన్నారు. సమ్మక్క సారక్క పథకం కింద ప్రతి గిరిజన తండా గూడెం గ్రామపంచాయతీకి ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో మైదాన ప్రాంత గిరిజనులకు ఐదు జిల్లాల్లో ప్రత్యేక ఐటిడిఏ లను ఏర్పాటు చేస్తామని, బంజారా ఏజెన్సీ ఎరుకల మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ప్రతీ కార్పొరేషన్ 500 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న డిమాండ్లలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. కొల్లాపూర్ ప్రాంతంలో గతంలో ఎస్టి గురుకుల పాఠశాల మంజూరైనప్పటికీ



ప్రజా ప్రతినిధుల అధికారుల నిర్లక్ష్యంతో ఎస్టిలకు ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారని అక్కడక్కడ గిరిజన తండాల గుడాలలో బస్సు సౌకర్యాలు ప్రాంతం అనేకం ఉన్నాయని విద్య వైద్య రంగంలో తండాలు చాలా వెనకబడి ఉన్నాయని రేషన్ బియ్యం తీసుకోవాలంటే తండావాసులు మూడు నాలుగు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని కొల్లాపూర్ మండలం గేమ్య నాయక్ తాండ రేషన్ బియ్యం కొరకు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తుంది తెల్ల పలుకుతాండా ఎనిమన్ బెట్ల గ్రామపంచాయతీ రేషన్ బియ్యం కొరకు అప్ అండ్ డౌన్ పది కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని గిరిజన సంఘం నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాము.కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం తిరుపతి నాయక్ శ్రీను నాయక్ చెంచు సంగం నాయకులు మల్లయ్య భగవంతు పాల్గొన్నారు.

# చేతి పంపు వాటర్ను పరిశీలించిన కౌన్సిలర్

**కొల్లాపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో 10వ. వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు. జయశంకర్ కాలనీ ఇంద్ర కాలనీలో అధికారులతో కలిసి పదో వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ పర్యటించారు. బండయ్య గుట్ట నిరంజన్ ఇంటిదగ్గర మరియు ఉదుర్ సాబ్ దర్గా దగ్గర మరియు గౌతం గౌడ్ గెట్ దగ్గర త్రాగునీటి ట్యాంక్ ల నిర్మాణం చేసేందుకు పరిశీలించారు.

యు.పి.ఎస్.స్కూల్ ఎస్.సి. హాస్టల్ లో ఉన్నటువంటి చేతి పంపులను కౌన్సిలర్ పరిశీలించారు.జయశంకర్ కాలనీ మన్సూర్ ఇంటి నుండి బోయ వెంకటయ్య ఇంటి వరకు మిషన్ భగీరథ పైపు లైన్ వేసేందుకు చర్చించారు. జయశంకర్ కాలనీ ఎస్సీ కమిటీ హాల్ సమీపంలోని నీటి చేతిపంపు మరమ్మతులను చేయాలని అధికారులకు ఆదేశాలు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ బోరెల్లి మహేష్ మాట్లాడుతూ.వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఉండాలని సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు ఏ.ఈ. విజయ్ తో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ మన్యం తో ప్రతిపాదన చేయాడం జరిగింది,వార్డులో అన్ని చోట్ల త్రాగునీటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు.ఎండాకాలంలో మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న ప్రజలకు త్రాగునీళ్లు ఇబ్బంది కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి కౌన్సిలర్ తీసుకువెళ్లారు.

మంత్రి జూపల్లి మన వార్డుపై ప్రత్యక దృష్టి పెట్టి త్వరలోనే 10వ. వార్డులో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది ఎదురవకుండా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో. మున్సిపల్ ఏఈ విజయ్. మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ మన్యం, వార్డు నాయకులు మొజార్లగోపాల్,వెంకటస్వామి,షఫీ,చోటే,బషీర్,జహీద్,మున్సిపల్ కార్మికులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మేకల సొంపల్లిలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాల శిబిరం

**మల్దకల్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):**

జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మేకల సొంపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డా.ఉష మాట్లాడుతూ,గాలికుంటు వ్యాధి నుంచి పశువులను రక్షించుకోవాలంటే ముందస్తుగా టీకాలు వేయించడం అత్యంత అవసరమని రైతులకు అవగాహన కల్పించారు.శిబిరంలో భాగంగా 75 గోవులు,28 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.సర్పంచ్ మాట్లాడుతూ,పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి రోగాల నుంచి రక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మధు,రాముడు,గోపాల్,మిత్రులు ఆంజనేయులు,దేవరాజ్,అలాగే పశు పోషకులు గోవింద్,వెంకటరామిరెడ్డి,సవరన్న తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేట జిల్లాలో రెచ్చిపోతున్న దొంగలు





## -వరుస చోరీలతో ప్రజల బేజారు

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లాలో గత కొద్దిరోజులుగా దొంగలు వరుస చోరీలతో హల్చల్ చేస్తున్నారు. గ్రామాలలోని వ్యవసాయ క్షేత్రాల నుండి పట్టణ శివార్లలోని ఆలయాల వరకు దేన్నీ వదలకుండా దొంగతనాలు చేస్తూ ప్రజలను, రైతులను భయాందోళనకు గురిచేస్తున్నారు.

రైతులకు తీరని నష్టం:

మొన్న దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. పొలాల వద్ద ఉన్న వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్లను, రైతు వేదికలలోని విద్యుత్ వైర్లను దొంగిలించారు. సాగు నీరు అందించే మోటార్ల వైర్లు మాయమవ్వడంతో రైతులు సాగు పనులకు ఆటంకం కలిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆలయంలో వెండి పాదుకల చోరీ:

తాజాగా జిల్లా కేంద్రం సమీపంలోని పగిడిమర్రి రోడ్డులో ఉన్న శ్రీ మాత మణికేశ్వరి ఆలయంలో నిన్న గురువారం దొంగలు పడ్డారు. అమ్మవారి వెండి పాదుకలను, హుండీని ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా ఆలయ ప్రాంగణంలోని



బోరు మోటార్ కేబుల్ వైర్లను కూడా కోసుకెళ్లారు. పవిత్రమైన ఆలయాల్లో కూడా దొంగతనాలు జరగడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల గస్తీ పెంచాలని విన్నపం

వరుసగా జరుగుతున్న ఈ దొంగతనాల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి, రాత్రి పూట గస్తీని పెంచాలని ప్రజలు కోరుతున్నారు. పాత సామాన్లు కొనుగోలు చేసే ముఠాల కదలికలపై నిఘా ఉంచి, దొంగలను త్వరగా పట్టుకోవాలని బాధితులు విన్నవిస్తున్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సమ్మెను విరమింప చేయాలి
### బి.జోషి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

ఆర్టిజన్ విద్యుత్ కార్మికులను కన్వర్షన్ చేయాలని ,ఏపీ ఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు . నారాయణపేట జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజు విద్యుత్ కార్యాలయం ముందు జరుగుతున్న ఆర్టిజన్ సమ్మె శిబిరానికి ఆయన హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు .ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రభుత్వం సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు.నిరంతరంగా ప్రజలకు విద్యుత్తును అందించడంలో ఆర్టిజన్ కార్మికుల కృషి ఎంతో ఉందన్నారు. ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనిచేస్తున్నారని అన్నారు .ప్రమాదబారిన కార్మికులు చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమైనయన్నారు విమర్శించారు .ఆర్టిజన్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు.పదవ రోజుకు సమ్మె చేరిన ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు.ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి గారి పరిపాలనలో ఒక న్యాయమైన డిమాండ్ కోసం ఇంత ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు . తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యుత్ కార్మికుల సమ్మెకు సిఐటియు తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు . ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించే దాకా మీ పోరాటం కొనసాగించాలని ఆర్టిజన్ కార్మికులను ఆయన కోరారు ఎస్ఎఫ్ఐ జిల్లా నేత మోహన్ మద్దత్తు తెలిపి మాట్లాడారు

## ప్రతిభకు ప్రోత్సాహం.

### ఇంటర్ విద్యార్థులకు ఎన్ఆర్ఐ ల ఆర్థిక ప్రోత్సాహం.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని తుంకుంట గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థినులు నీరజ, శ్రీవల్లి లు పానగల్ మండల పరిధిలోని కెజిబివి కళాశాలలో చదువుతూ ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. విషయం తెలుసుకున్న తుంకుంట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇద్దరు విద్యార్థినిలకు ఆర్థిక ప్రోత్సాహంగా ఒక్కొక్కరికి 5వేల రూపాయలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహం(మొత్తం 10వేల రూపాయలు) ప్రకటించి తన తండ్రి వంగల స్వామి రెడ్డి చేతుల మీదుగా నీరజ, శ్రీవల్లి లకు శుక్రవారం రోజు ఉన్నత పాఠశాల ఆవరణలో డబ్బులు అందజేశారు.వంగలి ప్రవీణ్ కుమార్ రెడ్డి తండ్రి స్వామి రెడ్డి,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యతోనే సమాజ పురోగతి సాధిస్తుందని, ఇంకా బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.చిన్నప్పుడే ఉన్నత లక్ష్యం ఎంచుకొని పట్టుదలతో చదివితే సాధించాలేనిదేంటూ ఏమి లేదని, బాగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

### భోజన విరామ సమయంలో
### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్
### ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యా బృందం



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

శుక్రవారం రోజు టీ జి సి జేఏసీ పిలుపు మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఉపాధ్యాయ బృందంభోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ఉపాధ్యాయ బృందం. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51% ఫిట్మెంట్అమలు చేయాలి పెండింగ్ లో ఉన్న అన్ని బకాయిలను ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించాలి.

నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను అమలుపరచాలి

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మధుసూదన్ భాను ప్రకాష్ మంగళ లక్ష్మణ్ నిర్మల శిరీష శశిరేఖ ప్రతాప్ నరసింహ రఘురాం రెడ్డి ప్రాథమిక పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ రజిత సాయి కృష్ణ మాణిక్యప్ప నారాయణ తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు నాయకులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి .

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**




2024 సంవత్సరం అక్టోబర్ మాసంలో 25వ తేదీన అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో చలో కలెక్టరేట్ సందర్భంగా ప్రభుత్వం సిఐటియు నాయకులు మరియు అంగన్వాడి యూనియన్ నేతలపైన అక్రమ కేసులు బనాయించడం దారుణం అని సిఐటియు జిల్లా నాయకులు జి వెంకట్రామరెడ్డి,బండమీది బాల్ రామ్ విమర్శించారు.శుక్రవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని కేసు విషమై కోర్టులో హాజరై బయటికి వచ్చి మాట్లాడారు .ఉద్యోగ ,కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించి అక్రమ కేసులు బనాయించడం దారుణమని విమర్శించారు. సిఐటియు జిల్లా నేతలు జి వెంకట్రామిరెడ్డి, బండమీది బలరాం, గోవిందరాజు (మక్తల్) ,పుంజనూర్ ఆంజనేయులు (మాగనూర్) వ్యవసాయ కారం సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ (ధామరగిద్ద) ఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు నరహరి ,మోహన్ ,ఎఐటియుసి నాయకులు కొండన్న (మక్తల్ ) అంగన్వాడి యూనియన్ నేతలు శాంభవి (పోలేపల్లి) శాంతమ్మ (దామరగిద్ద) తదితరు మొత్తం 11మంది పైన ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని విమర్శించారు

## సీనియర్ జర్నలిస్టు మల్లెల గోవర్ధన్ మృతి



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్లెల గోవర్ధన్ (65) శుక్రవారం మృతి చెందారు.మల్లెల గోవర్ధన్ పలు దినపత్రికలలో మండల స్థాయి నుంచి జిల్లా స్టాపర్గా పనిచేశారు. 25 సంవత్సరాలుగా జర్నలిజంలో కొనసాగుతూగత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందారు.శుక్రవారం నాగర్ కర్నూల్ లోని ఆయన నివాసంలో ఆరోగ్యం క్షీణించడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా ఆయన ఇప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడికి భార్య ఇద్దరు కుమారులున్నారు.గోవర్ధన్ మృతి పట్ల పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,స్నేహితులు నివాళులు అర్పించారు. గోవర్ధన్ అంత్యక్రియలు శుక్రవారం నాగర్ కర్నూల్ లో జరిగాయి.

# నారాయణపేట జిల్లా వివోఏలు అందరూ ఒకే వేదికపైకి రండి

**వివోఏ ల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించుకుందాం**
**జిల్లా యూనియన్ ను బలోపేతం చేయాలి**
**ఐకెపి వివో ఏ ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి**




**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వివోఏ ల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటి తో రాష్ట్ర కమిటీ ముఖాముఖి సమావేశం జిల్లా అధ్యక్షులు కృష్ణ అధ్యకతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులు గా రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి పాల్గొని వారు మాట్లాడుతూ వివో ఏ ల రాష్ట్ర కమిటీ గత ప్రభుత్వం లో సాధించిన విషయాలు వివో ఏ లతో చర్చించడం జరిగింది. వివో ఏ లతో ముఖాముఖి వారి సమస్యలు , అడిగి తెలుసుకున్నారూ. నారాయణపేట లో అన్ని మండలాల కమిటీలు ఏర్పాటు చేయాలి అన్నారు.జిల్లా కమిటీని పటిష్టం చేయాలి అన్నారు.ఇప్పుడు ఎస్ ఆర్ ఈ పి సీఈవో పరిధిలో పరిష్కరించిన అంశాలు ప్రభుత్వం నుండి ఇంకా సాధించాల్సిన అంశాలు చెబుతూ నూతనో తేజం నింపారు.వేతనాలు ప్రభుత్వం పెంచకుండా జాప్యం జరిగినచో రాష్ట్ర కమిటీ ఏ కార్యక్రమం చేసినా ఎలాంటి ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉండాలి అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర కోశాధికారి నరసింహ , వర్కింగ్ ప్రెసిడెంట్ మొయినొద్దీన్ , జిల్లా కార్యదర్శి గోపాల్, గౌరవ అధ్యక్షులు నర్సిములు, కోశాధికారి నరేష్, 5 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు దాదాపు 150 మంది వివో ఏ లు పాల్గొన్నారు.

# గూడెం గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ

**-జీపీఎల్-5 క్రీడాకారుల సేవా స్ఫూర్తికి అభినందనలు**



**చిన్నంబావి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామానికి జీపీఎల్-5 క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులు సేవా భావంతో ముందుకు వచ్చి డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీకి వితరణగా అందజేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదుపాయం కల్పించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది యువతను ప్రేరేపించి పేద ప్రజలకు తోడ్పడేలా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి యువత ఐక్యంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.యువత ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామంలో అత్యవసర పరిస్థితుల్లో ఫ్రీజర్ బాక్స్ కోసం బయటకు వెళ్లి ఖర్చు పెట్టే అవసరం లేకుండా, గ్రామంలోనే ఉచితంగా అందుబాటులో ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీకి అధికారికంగా అప్పగించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోసమోని శివ, గొందిపర్ల బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి విక్రమ్ యాదవ్, గ్రామ పెద్దలు క్యాథూరి రాముడు, సింగోటం బాలస్వామి, రొడ్డ బిచ్చన్న, కొత్త సత్యమయ్య, చిన్న నరసింహ, రోడ్డ వెంకటయ్య, బీరయ్య పాల్గొన్నారు. యువతలో భగవాన్ సాగర్, బత్తుల చంద్రశేఖర్, రాజకుమార్, బత్తుల నరేష్ తదితరులు హాజరయ్యారు.

# పిల్లల్లో వినికిడి లోపం గుర్తించకపోతే మాటల అభివృద్ధి చదువు సామాజిక ప్రవర్తనపై ప్రభావం చూపిస్తుంది

**డాక్టర్ రఘు కుమార్**

**కల్వకుర్తి,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**
పిల్లల్లో వినికిడి లోపం సమయానికి గుర్తించకపోతే, మాటల అభివృద్ధి, చదువు సామాజిక ప్రవర్తనపై ప్రభావం చూపిస్తుందని డాక్టర్ రఘుకుమార్ పేర్కొన్నారు. శుక్రవారంకల్వకుర్తి లోని యుటిఎఫ్ భవన్ లో యశోద హాస్పిటల్ వారి బృందం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాడాక్టర్ రఘు కుమార్ మాట్లాడుతూహియరింగ్ ప్లాంట్ ,ఇంప్లాంట్ కల్వకుర్తికి చెందిన బాలికకు వినికిడి పునరుద్ధీకరణ చేయడం యశోద వైద్యుల ఘన విజయం అన్నారు. మైక్రోటియా వంటి పరిస్థితుల్లో బయటి చెవి సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వినికిడి కోల్పోయే ప్రమాదం ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో, కల్వకుర్తికి చెందిన 8 ఏళ్ల బాలికకు మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డా. రఘు కుమార్ ఎస్.చ్ ఆధ్వర్యంలోని వైద్య బృందం అత్యాధునిక బోన్ కన్స్ట్రక్షన్ హియరింగ్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామన్నారు,కుడి చెవిలో మైక్రోటియా కారణంగా వినికిడి లోపంతో బాధపడుతున్న బాలికకు ఈ శస్త్రచికిత్స ద్వారా వినికిడి పునరుద్ధరణకు మార్గం సుగమమైంది.గుండె ఆపరేషన్ బైపాస్ చికిత్స తరహాలోనే, ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానంలో శబ్ద తరంగాలను నేరుగా అంతర్గత చెవికి చేరేలా చేసి, బయటి చెవి లోపాన్ని అధిగమించేలా చికిత్స అందించామన్నారు. క్లిష్టతరమైన ఇ.ఎన్.టి వ్యాధుల చికిత్సలో తమ అసుపత్రి అత్యాధునిక సదుపాయాలతో ముందంజలో ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, డాక్టర్ రఘుకుమార్ వాసు కిరణ్ రెడ్డి, ఉన్నారు.




# ఉద్యోగుల డిమాండ్లపై టీజీఈజేఏసీ ఆందోళన

**- పీఆర్‌సీ అమలు నుంచి సీపీఎస్ రద్దు వరకు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం సమర్పణ**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ గాన్సీ రామ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, జూన్ 2 నాటికి పీఆర్‌సీ అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఇంకా 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసత్వ సమస్యను పరిష్కరించడంతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ అనుబంధ సంఘాలు అయిన టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ, టీపీయూఎస్, టీజీసీపీఎస్ఈయూ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూన్ 2 నాటికి తెలంగాణ రెండో పీఆర్‌సీ అమలు చేయాలి.

**చిన్నంబావి ఏప్రిల్ 17.(ప్రజాజ్యోతి)**
తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఉద్యోగులు,ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీజీఈజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జూన్ 2 నాటికి తెలంగాణ రెండవ పీఆర్‌సీని అమలు చేయడంతో పాటు, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని, రిటైర్డ్ ఉపాధ్యాయులకు బెనిఫిట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ హామీలను అమలు చేస్తామని చెప్పి రెండున్నరేళ్ల తర్వాత కూడా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కాలయాపన చేయడం వల్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.టీజీఈజేఏసీ పిలుపు మేరకు శుక్రవారం చిన్నంబావి మండల తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల డిమాండ్ల కోసం తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జి నిరసన కార్యక్రమం.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
తెలంగాణ ఉద్యోగుల ఉపాధ్యాయుల పింఛన్ల ఆధ్వర్యంలో తమ డిమాండ్ల సాధన కోసం మండల పరిధిలోని రెవెన్యూ కార్యాలయం వద్ద శుక్రవారం రోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో టిఆర్టియు టీఎస్ మండల బాధ్యులు ఆనంద్ రెడ్డి శ్రీనివాసులు మహేష్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధరించి ఆందోళన చేపట్టారు. అనంతరం మండల డిప్యూటీ తాసిల్దార్ శివ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ డిమాండ్లు పరిష్కారం కోసం పలుమార్లు ప్రభుత్వాన్ని కోరిన స్పందన రాలేదని తెలిపారు తమ ముఖ్య డిమాండ్లలో భాగంగా జూన్ 2026 నాటికి పిఆర్సి అమలు చేయాలని హెల్త్ కార్డులను మే ఒకటి 2026 నుండి అమల్లోకి తీసుకురావాలని కోరారు అలాగే సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచందర్ బక్కన్న శ్రీను రెవెన్యూ సిబ్బంది ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు3



# ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి టీజీఈ జేఏసీ వినతిపత్రం

**గద్వాల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిస్,టీచర్స్ ఒ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ)పిలుపు మేరకు గద్వాలలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.జేఏసీ ప్రతినిధులు కె.హరికృష్ణ(తహసీల్దార్,గద్వాల),శ్రీనివాసరావు (ఆర్డీవో,గద్వాల)కు ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి,సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ,ఇంకా అనేక అంశాలు పరిష్కారం కాని స్థితిలోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ 2,2026 నాటికి పీఆర్సీ ప్రకటించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని,ఉద్యోగులు,పెన్షనర్లకు హెల్త్ కార్డులు జారీ చేసి అమలు చేయాలని కోరారు.అలాగే సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని,2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ పొందిన ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.వీఆర్ఏల వారసుల నియామక సమస్యను త్వరగా పరిష్కరించాలని,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని




కోరారు.త్వరలో జరగనున్న జనాభా లెక్కల దృష్ట్యా ఉద్యోగులు,ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు చేపట్టాలని,ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.అజిత్ కుమార్,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జనరల్ సెక్రటరీ జి.నాగరాజు,సెకండరీ గ్రేడ్ టీచర్స్ సంఘం అధ్యక్షుడు టర్కీ గోపాల్,జీపీఓఎల్ జిల్లా అధ్యక్షుడు షేక్షావలి,గద్వాల మండల నాయకులు బి.బుడ్డన్న,రాముడు,ఎం.వెంకటేష్,రామాంజనేయులు,నగేష్,శ్రీకాంత్,రవీంద ర్ రెడ్డి,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా కేంద్రంలో విద్యుత్ అంతరాయం

## -విద్యుత్ ఏ.ఈ మాన్య నాయక్




**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
నేడు జిల్లా కేంద్రంలో ఉ: 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు బస్ డిపో వెనకాల ఉన్న 33/11ఖ౦ సబ్ స్టేషన్ ఘాణా కు సంబంధించిన 11ఖ౦ నాగనూల్ ఫీడర్ మీదుగా లైన్ మరమ్మత్తుల కారణంగా ఆ ఫీడర్ మీదుగా ఉన్న ప్రాంతలు మరియు బస్ డిపో ఎదురుగా ఉన్న బృందావన్ కాలనీ మరియు నాగనూల్ గ్రామము గ్రామానికి కు వెళ్లే రోడ్డు ఇరువైపుల మరియు శ్రీపూర్ గ్రామానికి కు వెళ్లే రోడ్ కు ఇరువైపుల ఎస్సార్ పెట్రోల్ బంక్ వరకు,టీచర్స్ కాలనీ నల్లవెల్లి రోడ్,శ్రీ నగర్ కాలనీ లకు పవర్ సప్లై అంతరాయం ఉంటుంది ప్రజలు అందరూ గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఏ.ఈమాన్య నాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

# టీజీజేఏసీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

## డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం ఉద్ధృతం: నర్వ మండల పిఆర్టియు అధ్యక్షుడు సూరం వెంకటేష్

**నర్వ, ఏప్రిల్ 17: ప్రజా జ్యోతి**
ఉపాధ్యాయులు,పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ (టీజీజేఏసీ ) పిలుపు మేరకు శుక్రవారం నర్వ మండల తహసిల్దార్ మల్లా రెడ్డి కి ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ నర్వ మండల పి ఆర్ టి యు ఆధ్వర్యంలో మెమొరాండం సమర్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నిరసన ప్రదర్శన చేపట్టినట్లు పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సూరం వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా తమ డిమాండ్లను తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సదన్ రావ్ మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పీఆర్‌సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఈహెచ్‌ఎస్ ( ఈ హెచ్ సి ) ద్వారా మెరుగైన వైద్య సేవలు, సీపీఎస్ (సిపిస్ ) రద్దు చేసి ఓపీఎస్ ( ఓ పి ఎస్ ) పునరుద్ధరణ వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు డీఏ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పదోన్నతులు, బకాయిల చెల్లింపులు మొదలైనవి చాలా కాలంగా పెండింగ్ లో ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని వెంటనే విడుదల చేసి సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాల



ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అందరిని కలుపుకుని మరింత ఉదృతంగా ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్ రెడ్డి, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి గోడల హరీష్, గౌరవ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లేష్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఉస్మాన్, వేణుగోపాల్ రెడ్డి, పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు మధుసూదన్,కల్వాల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బషీర్, దామోదర్ రెడ్డి, రవికుమార్,రాజు,అబ్దుల్ సలీం, శ్రీనివాసులు,శ్రీశైలం, శివశంకర్,యాదమ్మ, స్నేహ, విజయశ్రీ, కవిత,చంద్ర శేఖర్, శ్రీనివాసులు,నరేష్, కల్వాల్ ప్రధానోపాధ్యాయులు,బషీర్, నాగరాజు, రవికుమార్, జనార్ధన్,నాగరాజు,రఘు వర్మ, సుశాంతి, పద్మలత, అనిల్ కుమార్,రమేష్ గౌడ్, వెంకటయ్య, బాల్చేడ్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజాపరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపూర్ గ్రామంలో టీబీ ఉచిత వైద్య శిబిరం



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం తిరుమలాపురం గ్రామంలో కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో తిరుమలపురం గ్రామపంచాయతీ దగ్గర ఉచిత టిబి శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ నవ్య దీప్తి మాట్లాడుతూ, ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు, టీవీ కి సంబంధించిన టెస్టులు ఇక్కడే నిర్వహించి ఎక్సరే లు తీసి వారికి కావాల్సిన మందులను ఇవ్వడం జరుగుతుందని అన్నారు, కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణ, టిబి సూపర్వై ప్రసాద్, సూపర్వైజర్ సరస్వతి, ఏఎన్ఎం అనురాధ , ల్యాబ్ టెక్నీషియన్,దశరథ్, ఆశ వర్కర్లు రేణుక మంజుల, వెంకటేశ్వరి, జయ, అంజమ్మ, నర్సమ్మ, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సోమశిల గ్రామంలో సర్వే పీజీ విద్యార్థులు

**కొల్లాపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**
పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరంలో రెండవ రోజు భాగంగా నేడు సోమశిల గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే ఆధారంగా గ్రామంలో ఉన్నటువంటి స్థితిగతుల , విద్యాభ్యాసం , మరుగుదొడ్ల వినియో గం, వ్యక్తిగత శుభ్రత ,మెరుగైన ఆరోగ్యానికి పాటించాల్సిన పద్ధతులు అంశాలపై సూచనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండ్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ మార్పుపోలో నియఎస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# మల్దకల్ ఆదిశిలా క్షేత్రంలో ఘనంగా అమావాస్య వేడుకలు



**మల్దకల్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది,అర్చకులు భక్తులకు అందుబాటులో ఉండి అర్చనలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దేవాలయానికి విచ్చేసిన భక్తుల కోసం స్థానిక అన్నదాన సత్రంలో గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.సాయంత్రం స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించగా,అనంతరం పల్లకి సేవ,రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే రాత్రి శాంతినగర్ శివశివాని టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగిపోయాయి.



# నేటి నుండి జనగణనపై శిక్షణ తరగతులు

**-జనగణనలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలి**
**-జనగణన సిబ్బందికి ప్రజలు సహకరించాలి**
**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మొదటి విడత మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలను ఏప్రిల్ 18వ,నుండి మే 5వ,తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్‌బాదావత్ సంతోష్ తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ శుక్రవారం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ఎన్యుమరేటర్లకు,సూపర్వైజర్లకు ఈ శిక్షణ కార్యక్రమాల్లో ప్రత్యేక మార్గదర్శకత్వం అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.జిల్లాలోని 9 మండలాలు 4 మున్సిపాలిటీల్లో ఈ శిక్షణ తరగతులు జరగతాయని బిజినపల్లి,తాడూరు, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ,చారకొండ, కల్వకుర్తి మున్సిపాలిటీ,కల్వకుర్తి మండలం , అచ్చంపేట మున్సిపాలిటీ,అచ్చంపేట మండలం, అచ్చంపేట,అమ్రాబాద్ బల్మూరు మండలాల్లోని జనగణన సిబ్బందికి శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జనగణన ప్రక్రియలోని ప్రతిదశలో అనుసరించాల్సిన విధానాలు,గృహాల వారీగా సమాచార సేకరణ పద్ధతులు,డేటా నమోదు విధానం,ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పిస్తారనిప్రతి వ్యక్తి,కుటుంబం వివరాలు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ జనగణన కీలక ఆధారంగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అందుకే ఈ శిక్షణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాముఖ్యంతో నిర్వహిస్తున్నామని శిక్షణలో పాల్గొనే



సిబ్బంది తమకిచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు అవసరమైన నైపుణ్యాలను ఈ కార్యక్రమంతో పొందుతారనిజనగణన ప్రక్రియను పారదర్శకంగా కచ్చితంగా నిర్వహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,అందుకనుగుణంగా సిబ్బంది పూర్తి స్థాయిలో నిబద్ధతతో పనిచేయాలని గ్రామీణ,పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ సమగ్ర సమాచార సేకరణ జరగేలా అధికారులు కృషిచేయాలని,జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ప్రతి కుటుంబం తమ వివరాలను నిజాయితీగా అందించడం ద్వారా ఈ ప్రక్రియ విజయవంతం అవుతుందని ప్రజల సహకారంతోనే జనగణనను విజయవంతంగా పూర్తి చేయగలమని జిల్లాఅభివృద్ధి ప్రణాళికలకు పునాది వేసే జనగణనను విజయవంతం చేయడంలో అధికారులు,ప్రజలు, సిబ్బంది కలిసి పనిచేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు.

## నిక్కత్ ను సన్మానించిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు



**కొల్లాపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470కి 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన నిక్కత్. జడ్చర్ల మైనార్టీ కళాశాలలో చదువుతున్న ఆమెను చూసి అభినందించిన సన్మానించిన కొల్లాపూర్ బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు. ఇలానే మైనార్టీ విద్యార్థులు చదువులో మరెన్నో విజయాలు సాధించాలని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో కొల్లాపూర్ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**-టి.ఎన్.జి.ఓ నాయకులు మద్దిలేటి**

**సాగర్ కర్నూల్ : ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (౧+జుజీూజ) పిలుపు మేరకు శుక్రవారం ౧+జుజీూజ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై మధ్యాహ్నం భోజన విరామ సమయంలోనాగర్ కర్నూల్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా ౧చీ+ాం నాయకులు పి.మద్దిలేటి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయపర సమస్యలైన పిఆర్సి,డీఏలు,పెన్షనర్స్ బకాయిలు,సిపిఎస్ రద్దు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు తదితర సమస్యల పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డివిజనల్ పంచాయతీ అధికారి వరలక్ష్మి,కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్లు రాఘవేందర్,సంతోష్, సురేందర్,కార్యాలయ సిబ్బంది,౧చీ+ాం నాయకులు వినయ్,సునితరెడ్డి,బాలమణి, శశికళ,సుభాకర్,అన్వేష్,పంచాయతీ కార్యదర్శులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

**- తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ జాయింట్ కమిటీ**
**-డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కీ అందజేత**

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ యూనియన్ ఆధ్వర్యంలో, పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ సురేష్ కి శు క్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సనాతన బాలస్వామి మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలుగా పెండింగ్లో ఉన్న న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా జూన్ రెండవ తేదీ నాటికి పిఆర్సి అమలు తో పాటు రిటైర్ అయిన ఉద్యోగుల పెండింగ్లో ఉన్న పలు విధులను క్లియర్ చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రకటిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ను తక్షణమే అమలు చేస్తూ, హెల్త్ కార్డులను అందజేయాలని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తూ, ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కోరారు. పెండింగ్ లో ఉన్న పలు బిల్లులతో పాటు డి ఏ లను విడుదల చేస్తూ, తమను ఆదుకోవాలని లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన




హామీల మేరకు, 60 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను మానవత దృక్పథంతో సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదరీలు చేపట్టి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి రాజారెడ్డి, ఎం శేఖర్, టి రమేష్, మాసూమ్, రాజేందర్, నాగరాజు, రామకృష్ణ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి చైత్రికకు అండగా దాతలు
# రూ.55,000 ఆర్థిక సహాయం అందజేత

**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 17:**

ఎస్ఎంఏ టైప్-1వ్యాధితో పోరాడుతున్న చిన్నారికి "మానవసేవే మాధవసేవ గ్రూప్ సేవలు

జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన రమేష్--మౌనిక దంపతుల ఆరు నెలల చిన్నారి చైత్రిక ఎస్ఎంఏ టైప్-1 జన్యు వ్యాధితో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జీవన పోరాటం సాగిస్తోంది.ఈ నేపథ్యంలో చిన్నారి పరిస్థితిపై వచ్చిన కథనానికి స్పందించిన దాతలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు.మానవసేవే మాధవసేవ"గ్రూప్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.55,000లను ఏప్రిల్ 16,2026న హైదరాబాద్‌లో చికిత్స కోసం ప్రత్యేక గది తీసుకున్న చైత్రిక తల్లిదండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా సహాయం అందించిన ప్రతి దాతకు చైత్రిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని గ్రూప్ ద్వారా తెలియజేయగానే వెంటనే స్పందించి సహాయం అందించిన దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి మానవతా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



## ఆలయ అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలపై భక్తుల వినతి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 17:**

జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలోని ఉరుకుంద వీరన్న స్వామి ఆలయాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణ కర్త హుసేన్ స్వామి ఆహ్వానం మేరకు ఆయన ఆలయానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈరన్న, హుసేన్ స్వామి పూర్ణకుంభ స్వాగతంతో అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో మాట్లాడిన లక్ష్మీనారాయణ, ఆలయానికి అవసరమైన వసతులు,ముఖ్యంగా మరుగుదొడ్ల సౌకర్యం మరియు గోశాల అభివృద్ధి కోసం వచ్చిన వినతులను పరిశీలించారు.భక్తులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత వరకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.దీనిపై భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కల్వరాల సత్యం, సత్యనారాయణ,బీచుపల్లి అంజి ముదిరాజ్,పరశురాం, నర్సింలు తదితర భక్తులు,అధికారులు పాల్గొన్నారు.



# ప్రమాదాల్లో ప్రాణ రక్షణకు'గోల్డెన్ అవర్'కీలకం





## –జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో రోడ్డు భద్రత,ప్రజల ప్రాణాల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొ స్వయంగా సిపిఆర్ నిర్వహించి అవగాహన కల్పించారు.

అనంతరం రోడ్డు ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన,గాయపడిన వారికి ప్రాణరక్షణ కల్పించే "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతతో పాటు సీపీఆర్ నిర్వహణపై జిల్లా వైద్యాధికారి డా.రవి కుమార్ పోలీస్ అధికారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించడం,వెంటనే సహాయక చర్యలు చేపట్టడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని,ముఖ్యంగా ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్" పరిగణించి ఈ సమయంలో అందించే వైద్య సహాయం అత్యంత కీలకమని ప్రమాద స్థలానికి చేరుకున్న వెంటనే బాధితుల పరిస్థితిని అంచనా వేయడం, అవసరమైన వైద్య సహాయం అందించడం,

సీపీఆర్ నిర్వహణ ద్వారా గుండె ఆగిపోయిన వ్యక్తుల్లో ప్రాణం నిలుపుకునే అవకాశాలు పెరుగుతాయని పోలీస్ అధికారులు ఈ నైపుణ్యాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలని,ఇది కేవలం విధి నిర్వహణకే కాకుండా సమాజ సేవలోనూ కీలకమని,రోడ్డు భద్రతా చర్యలు కేవలం నియమాలు అమలు చేయడానికే పరిమితం కాకుండా,ప్రజలలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉండాలని, ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలపై విస్తృత ప్రచారం చేయాలని, వాహనదారుల్లో బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా నిపుణుల ఆధ్వర్యంలో సీపీఆర్ నిర్వహణ విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి,బాధితుడిని ఎలా ఉంచాలి,ఛాతీపై ఒత్తిడి ఎలా ఇవ్వాలి వంటి అంశాలను వివరంగా చూపించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి నాయక్,జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయకులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.దత్త జయంతి,కార్తీక పౌర్ణమి,అమావాస్య,పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం,స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే శుక్రవారం చైత్ర అమావాస్య పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తులసి శర్మ ,హర్ష,నందు,హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో 'అరైవ్--అలైవ్' కార్యక్రమానికి శ్రీకారం

- నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన
- ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ప్రారంభం...
- రోడ్ సేఫ్టీ సదస్సుల్లో పాల్గొననున్న మంత్రి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి బ్యూరో): రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు జిల్లాలో పర్యటించనున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'అరైవ్--అలైవ్' కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. శని వారం ఉదయం 10:00 గంటలకు మహబూబ్‌నగర్‌లోని పంచవతి విద్యాలయంలో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్‌ను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సులో పాల్గొని, రహదారి భద్రతపై విద్యార్థులు మరియు ప్రజలకు మార్గదర్శనం చేయనున్నారు.సాయంత్రం 5:30 గంటలకు రంగారెడ్డి జిల్లాలోని గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో నిర్వహించే 'అరైవ్--అలైవ్' కార్యక్రమంలో మంత్రి పాల్గొని రోడ్ సేఫ్టీ సమావేశంలో పాల్గొననున్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

- హైకోర్టు న్యాయమూర్తి ఎన్వీ శ్రవణ్ కుమార్
- బార్ అసోసియేషన్ నూతన కమిటీ మర్యాదపూర్వక భేటీ... వార్షికోత్సవానికి ఆహ్వానం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి ఎన్వీ శ్రవణ్ కుమార్ సూచించారు. శుక్రవారం హైకోర్టులోని తన ఛాంబర్‌లో మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు వార్షికోత్సవానికి న్యాయమూర్తిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బార్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారిని న్యాయమూర్తులుగా ఎదగేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.అలాగే వచ్చే నెలలో దేవరకద్రలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభమవుతుందని తెలిపారు. బార్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టు న్యాయమూర్తులు కే లక్ష్మణ్, మాధవి దేవి, నర్సింగ్ రావులను మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి వార్షికోత్సవానికి ఆహ్వానించారు. వారు కూడా పాలమూరు బార్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన డి.ఎల్. పాండు లను కూడా సభ్యులు కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కోశాధికారి రాజు గౌడ్, సహాయ కార్యదర్శి సబిత, లేడీ ప్రతినిధి ధనలక్ష్మి, కల్చరల్ సెక్రటరీ శశిబాబు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగం అనేది బానిసత్వాం వ్యాపారం అనేది స్వేచ్ఛ

## తెలంగాణ రాష్ట్రంలో పుట్టడమే యువతి యువకుల నేరమా లేక భూమి మీద ఉండడమే భారమా సమాధానం ఎక్కడ

**కొల్లాపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాలలో యువతీ యువకులకు ఉపాధి లేక వలసలు వెళుతున్నారు. స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి ఎక్కడ అని యువత నిలదీశారు. వ్యాపారాలు బిజినెస్ లు లేవు గొర్లను బర్లను లోన్ సౌకర్యంతో కల్పించి యువతను ఆదుకోవాలి. కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఆరుసార్లు గెలిచి మూడుసార్లు మంత్రి పదవి చేసిన జూపల్లి కృష్ణారావు, నియోజకవర్గంలో నిరుద్యోగుల ఓట్లు 40 వేల పైచిలుకు ఓట్లు ప్రతిసారి వేస్తున్న యువతి యువకులు. ఒక్కసారి ఆలోచన చేయండి 30 సంవత్సరాలుగా కొల్లాపూర్ లో యువతి యువకులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయ, నేటి బాలలే రేపటి పౌరులు ఆ బాలలే కార్పొరేట్ విద్య ఫీజులు కట్టలేక ప్రభుత్వ పాఠశాలలో చదవలేక ఆర్థికంగా ఇబ్బందులు. కుటుంబం ఆర్థిక భారం ఇంటి స్థితిగతుల జీవన ఉపాధికి గొర్ల కాపరిగా పరుగులు తీస్తున్న విద్యార్థులు.ఉద్యోగము ఒకరి కింద చేసే బానిసత్వం వ్యాపారం అనేది స్వతంత్రంగా జీవన ఉపాధి కొనసాగించే ఆధారం. వ్యాపారంలో గొర్లు బర్లు వివిధ రకాల ఏది ఎంచుకున్న నిస్వార్థంగా పనిచేసుకొని సొసైటీలో తలెత్తుకొని తిరిగేది. ఉద్యోగం అనేది నెల రోజులు పని చేయాలి అప్పుడే యజమాని జీతం చెల్లిస్తారు.కొల్లాపూర్ నియోజక వర్గంలో పరిశ్రమలు లేవు యువతకు ఉపాధి లేదు కుటుంబాలకు జీవనాధారం లేక వలసలు,

పీజీ పీహెచ్డీ డిగ్రీలు చదివిన విద్యార్థులకు ఉపాధి లేక పార్టీల జెండాలు పట్టుకొని జీవన ఉపాధికి బానిసలుగా మారిన యువత.

కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న యువత కోహినూరు వజ్రములా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న యువతి యువకులు. కానీ ఇక్కడ బిజినెస్ కు కరువు పట్టు పరిశ్రమలు కరువు కొందరు రాజకీయ నాయకులు కొల్లాపూర్ లో భారీ పరిశ్రమలు ఉన్నాయి అని గొప్పలు చెప్తున్నారు,

అలాంటి పరిశ్రమలు ఇక్కడ ఉంటే ఇక్కడ ఉన్న యువత వలస ఎందుకు వెళుతున్నారు. డిగ్రీలు పీజీలు చేసి చివరికి జీవన ఉపాధి లేక గొర్ల కాపరిగా మారుతున్న యువత ఇది మనం సాధించుకున్న తెలంగాణ. ప్రాజెక్టులను నిర్మించడానికి టూరిజం డెవలపింగ్ చేయడానికి ప్రభుత్వము దగ్గర డబ్బులు ఉన్నాయి కానీ నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవడానికి ప్రభుత్వము ఎందుకు ఆలోచన చేయడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో పుట్టడమే యువతి యువకుల నేరమా లేక భూమి మీద ఉండడమే భారము సమాధానం చెప్పాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి.

